# అణిచివేత బెడిసికొట్టేలా చేసే మౌలికాంశాలు

## Backfire Basics

**Brian Martin**

2012
Translation: March 2018

## అణిచివేత బెడిసికొట్టేలా చేసే మౌలికాంశాలు

**ముఖ్యమైన అంశాలు:**

- Reveal : బట్టబయలు చేయడం: అన్యాయాన్ని బట్టబయలు చేయడం, అణిచివేత చర్యల ముసుగులు తొలగించడం
- Redeem : దిద్దుబాటు : లక్ష్యాన్ని అంచనా వేయడం, సవాళ్ళ మూల్యన్యూనీకరణ (డివాల్యుయేషన్)
- Reframe : పునస్సమీక్ష : అన్యాయాలను నొక్కి చెప్పడం, పునర్ వ్యాఖ్యానాన్ని ఎదుర్కోవడం
- Redirect : పునర్ నిర్దేశించడం : మద్దతును సమీకరించడం, అధికారిక మార్గాల పట్ల జాగ్రత్త వహించడం
- Resist : ప్రతిఘటన : బెదిరింపులకు, లంచాలకు వ్యతిరేకంగా స్థిరంగా నిలబడడం.

బెడిసికొట్టేలా చేసే నమూనా అనేది అన్యాయాలను వ్యతిరేకించే ఎత్తుగడ

**బెడిసికొట్టడం (Backfire)** : ఒక దాడి బెడిసికొట్టడం అంటే, ఎవరిపై దాడి చేశారో వారి పట్ల సానుభూతి, వారికే మద్దతు కలిగించడం. ఏదైనా అన్యాయం, హక్కుల ఉల్లంఘన అనేది పాల్పడిన వారికి వ్యతిరేకంగా బెడిసికొట్టడం జరుగుతుంది.

బెడిసికొట్టడం పలురూపాల్లో కనిపించవచ్చు. ప్రజాభిప్రాయం వారికి వ్యతిరేకంగా మారుతుంది. ప్రతిఘటనకారుల కార్యకలాపాలు మరింత పెరగవచ్చు. అన్యాయానికి పాల్పడిన శక్తులు స్వేచ్ఛగా తిరుగుతున్నట్లు కనిపించినప్పటికీ, దీర్ఘకాలికంగా అణిచివేతలు బెడిసికొట్టడం ఖాయం.

అధికారబలం ఉన్న శక్తులు పాల్పడే చాలా దౌర్జన్యాలు బెడిసికొట్టడం జరగదు. ఎందుకంటే, అన్యాయాలు, దౌర్జన్యాల పట్ల ప్రజాగ్రహాన్ని అదుపు చేసే శక్తి వారికి ఉంటుంది.

## ప్రజాగ్రహాన్ని అదుపు చేసే ఎత్తుగడలు:

1. దౌర్జన్య చర్యలను కప్పిపుచ్చడం
2. దౌర్జన్యానికి గురైన లక్ష్యాలను డివాల్యు చేయడం అంటే విలువ తగ్గించేయడం
3. జరిగిందేమిటో తమతరఫున పునర్ వ్యాఖ్యానించడం
4. అధికారిక మార్గాల ద్వారా జరిగింది న్యాయమే అన్నట్లు నమ్మబలకడం
5. దీనికి సంబంధించిన ప్రజలను భయపెట్టడం లేదా ప్రలోభపెట్టడం




**ప్రజాగ్రహాన్ని తగ్గించడానికి ఒక సంఘటనతో దాని అన్యాయం, అవగాహన, ప్రతిచర్యలకు సంబంధించిన 5 పద్ధతులు**

## బెడిసికొట్టడానికి దారితీసే రెండు పరిస్థితులు

1. ఒక చర్య అన్యాయమని, పక్షపాతంతో కూడిందని, అధికబలప్రయోగమని లేదా అనుచితమని భావించబడడం.
2. ఆ చర్యకు సంబంధించిన సమాచారం సంబంధిత ప్రజలందరికీ చేరడం

## అన్యాయాలపై ప్రజాగ్రహం పెరిగేలా చేసే ఐదు పద్ధతులు

1. ఆ దౌర్జన్యాన్ని బట్టబయలు చేయడం
2. లక్ష్యాలను సమీక్షించడం
3. ఆ చర్య అన్యాయమని చెప్పే వ్యాఖ్యానాన్ని నొక్కి చెప్పడం
4. సంబంధిత ప్రజలను సమీకరించడం (అధికారిక చానళ్ళకు దూరంగా ఉండడం)
5. బెదిరింపులు, ప్రలోభాలకు తట్టుకుని వాటిని బట్టబయలు చేయడం

| | |
|---|---|
| దౌర్జన్యాన్ని కప్పిపుచ్చడం : రహస్యదాడులు, సెన్సార్ ఆంక్షలు, మీడియా కళ్ళపడకుండా చూడడం. | దౌర్జన్యాన్ని బట్టబయలు చేయడం : సమాచారం, చిత్రాలు, విశ్వసనీయ కథనాలు |

| | |
|---|---|
| లక్ష్యాలను డివాల్యు చేయడం (విలువ తగ్గించడం) : ముద్రలు వేయడం, వ్యక్తిగత దాడులు, బురదజల్లడం. | లక్ష్యాల విలువ పెంచడం : మంచిపనుల సాక్ష్యాధారాలు, పోజిటివ్ ఇమేజ్. |

| | | | |
|---|---|---|---|
| దాడి శక్తులు వారి మిత్రులు | పునర్ వ్యాఖ్యానం : అబద్ధాలు, ఫలితాలను తగ్గించి చూపడం, నిందలు ఇతరులపై వేయడం, ఇతరులను బాధ్యులు చేయడం | అన్యాయాన్ని నొక్కి చెప్పడం : దౌర్జన్యానికి పాల్పడిన వారి సాకులు, నిందలకు జవాబివ్వడం. | బాధితులు వారి మిత్రులు |

| | |
|---|---|
| జరిగింది న్యాయమే అన్నట్లు అధికారిక మార్గాలను ఉపయోగించి ప్రచారం చేయడం. | ప్రజామద్దతును కూడగట్టడం, అధికారిక మార్గాలను పక్కన పెట్టడం |

| | |
|---|---|
| బెదిరింపులు, ప్రలోభాలు: బెదిరింపులు, దాడులు, ప్రలోభాలతో లొంగదీసే ప్రయత్నాలు | ప్రతిఘటన : బెదిరింపులను ఎదిరించడం. లంచాలను తిరస్కరించడం. దాడులను బట్టబయలు చేయడం. |

అదనపు విషయం: సమాచార పంపిణీకి సంబంధించిన టైమింగ్ చాలా ముఖ్యమైనది. ఒక సమాచారం స్వీకరించడాన్ని ప్రభావితం చేసే మూడు ముఖ్యమైన అంశాలు:

1. స్వీకారతత్వం : అన్యాయానికి సంబంధించిన కనీస సానుభూతి, అవగాహన వ్యవస్థ. ఒక ప్రత్యేకమైన దౌర్జన్యం విషయంలో ప్రజల్లో ముందు నుంచి నిరసన ఉంటే కొత్త కేసు విషయంలో వారి ప్రతిస్పందన బలంగా ఉంటుంది. సామాజిక ఉద్యమాలు సమాచారాన్ని స్వీకరించే తత్వాన్ని పుట్టిస్తాయి, పెంచుతాయి.
2. సమాచార వాతావరణం : సంఘటనలు కనిపించడం, ప్రాముఖ్యం (ఇతర కథనాలతో పోల్చితే ప్రముఖంగా ఉండడం), ఈ సంఘటన కన్నా ముఖ్యమైన కథనాలు వార్తల్లో ఉంటే దీనిపై మీడియా దృష్టి అంతగా ఉండదు.
3. చర్యతీసుకోదగినదిగా ఉండడం : సామాజిక ఉద్యమాల ఉనికి, చర్య చేపట్టడానికి అవకాశాలు ఇవి ముఖ్యమైనవి. ఉద్యమ కార్యకర్తలు చర్యలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నప్పుడు ప్రతీపశక్తులు మరో దౌర్జన్యానికి పాల్పడితే అది ఖచ్చితంగా బెడిసికొడుతుంది.

**ఒక ఉదాహరణ: ఒక ర్యాలీలో శాంతియుతంగా పాల్గొన్న వారిపై పోలీసు లాఠీచార్జి జరిగిన సంఘటన**

| | |
|---|---|
| లారీచార్జిని కప్పిపుచ్చడం : రహస్యదాడులు, సెన్సార్ ఆంక్షలు, మీడియా కళ్ళపడకుండా చూడడం. | లారీచార్జిని బట్టబయలు చేయడం : సమాచారం, చిత్రాలు, విశ్వసనీయ కథనాలు |

| | |
|---|---|
| లక్ష్యాలను డివాల్యు చేయడం (విలువ తగ్గించడం) : నిరసనకారులను టెర్రరిస్టులని, అల్లరి శక్తులని ముద్రలు వేయడం | లక్ష్యాల విలువ పెంచడం : నిరసనకారుల మంచిపనుల సాక్ష్యాధారాలు, వారి ప్రసంగాలు, వారి నిబద్ధత |

| | | | |
|---|---|---|---|
| పోలీసులు ప్రభుత్వం | పునర్ వ్యాఖ్యానం : అబద్ధాలు, పోలీసుల కోణంలో ఫలితాలను తగ్గించి చూపడం | అన్యాయాన్ని నొక్కి చెప్పడం : శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై లారీచార్జి ప్రజాస్వామ్యానికి విరుద్ధమని చెప్పడం | నిరసన కారులు |

| | |
|---|---|
| కోర్టులను మధ్యవర్తులుగా మార్చడం, విచారణకు ఆదేశించడం | ప్రజామద్దతును కూడగట్టడం, కథనాలు, సమావేశాలు, ఆన్ లైన్ సమాచారం, ప్రతిఘటన. |

| | |
|---|---|
| బెదిరింపులు, ప్రలోభాలు: కేసులతో బెదిరించడం, సెటిల్ మెంటుకు ప్రతిపాదనలు | ప్రతిఘటన : గొంతెత్తి అన్యాయాన్ని వ్యతిరేకించడం. |

ఇంతకు ముందు మనం ఐదు R ల గురించి మాట్లాడుకున్నాం. Revealing, Redeeming, Reframing, Redirecting, Resisting. వీటిని అన్యాయాలకు వ్యతిరేకంగా ఉపయోగించవచ్చు. అన్యాయాలను అడ్డుకోవడంలోను ఉపయోగించవచ్చు. ఉదాహరణకు, పోలీసు దాడులను నిరోధించాలంటే సాక్షులను సిద్ధం చేసుకుని కెమెరాలను సిద్ధం చేసుకుని సంసిద్ధంగా ఉండాలి. వ్యవహారశైలి, వస్త్రధారణ ప్రతిఘటన శక్తులు, నిరసనకారుల ఇమేజి పెంచేదిలా ఉండాలి.

**Backfire publications**

See http://www.bmartin.cc/pubs/backfire.html (or put “Brian Martin backfire” into a search engine) to obtain analyses of tactics used in struggles over censorship, defamation, sexual harassment, deportation of Scott Parkin, police beatings, massacres of peaceful protesters, torture, genocide and other issues.




A protest against the deportation of Scott Parkin from Australia

Brian Martin, bmartin@uow.edu.au, phone 02-4221 3763

This version 26 February2012